Happy Work Anniversary 1st Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శుక్రవారం 21 ఫిబ్రవరి 2025  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా..

## ప్రమాణం

- రేఖా గుప్తాతో ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా హిందీలో ప్రమాణం చేసిన రేఖా గుప్తా..
- ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరు

# దరఖాస్తులు దండిగా..

వారం రోజుల్లో సుమారు 2 లక్షలకు పైగా అర్జీలు

సర్కిల్ కార్యాయాల్లో ప్రతుల సమర్పణ

కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ




హైదరాబాద్

నగరంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు నమోదు చేసి వాటి ప్రతులను సివిల్ సప్లయ్ సర్కిల్ కార్యాలయంలో సమర్పిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే సుమారు రెండు లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో హైదరాబాద్ పౌరసరఫరాల పరిధిలోని తొమ్మిది సర్కిళ్లలో మంగళవారం నాటికి 92,892, శివారులోని రంగారెడ్డి జిల్లా, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా పరిధిలో మరో 1.1 లక్షల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. అధికారికంగా గత నాలుగేళ్లుగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ లేకుండా పోయింది. తాజాగా దరఖాస్తుల స్వీకరణకు అదేశాలు జారీ కావడంతో రేషన్ కార్డులు లేని నిరుపేదలు మీ సేవ కేంద్రాలకు క్యూ కడుతున్నారు.
కార్డుల సంఖ్యలో పెరిగిపోవడంతో..
పదేళ్ల క్రితం పౌరసరఫరాల శాఖ సంస్కరణలో భాగంగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కోసం - మిగతా 3లో



## ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ పాత్ర ఏమీ లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.
- వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు
- సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి.
- ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి
- ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు

హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదని విమర్శించారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కల్వకుంట్ల కవిత నివాసంలో గురువారం దళిత బంధు సాధన సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ' ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. వర్గీకరణ విషయంలో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. సుప్రీం కోర్టు తీర్పు వల్ల వర్గీకరణకు బాటలు పడ్డాయి. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను - మిగతా 3లో



లోక్‌పాల్ జారీ చేసిన

## ఉత్తర్వులపై స్టే

- లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ఆందోళన కలిగించే అంశం
- లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



# కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్నికల ప్రచారానికి సంబంధించి మూడు పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు
- ఈ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేశారన్న న్యాయవాది

హైదరాబాద్

నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల వేళ.. ప్రచారంలో భాగంగా ఆయన చేసిన ప్రసంగంపై నాటి బీఆర్ఎస్ పార్టీ నేతలు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, హైదరాబాద్‌లోని బేగం బజార్, తిరుమలగిరి, పెద్దవూర, కమలపూర్‌తోపాటు నల్గొండలో మొత్తం తొమ్మిది కేసులు రేవంత్ రెడ్డిపై నమోదయ్యాయి. ఈ కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. అలాగే బీజేపీ రిజర్వేషన్లు తొలగిస్తుందంటూ.. గత ఎన్నికల్లో వీడియో సైతం విడుదల చేసిన వ్యవహారంలో ఆయనపై కేసు నమోదు అయింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు - మిగతా 3లో

మేడిపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయం ఎప్పుడు తీస్తారో

## సమయ పాలన పాటించని లైబ్రేరియన్







షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 20

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సంబంధిత శాఖ అధికారులు ఎప్పుడూ వస్తారో ఎప్పుడు తీస్తారో తెలియని పరిస్థితిలో ఉందని గ్రామ ప్రజలు అంటున్నారు సీనియర్ సిటీజన్స్ ప్రతి రోజు ఉదయం దిన పత్రికలు చదవనిదే సీనియర్ సిటిజన్స్ కు రోజూ గడవదని అలాగే విద్యార్థులు యువకులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి వస్తుంటారని అలాంటి వారికి కూడా అందుబాటులో లేకుండా పోయిందని గ్రంథాలయ ఉద్యోగులు ఎప్పుడు వస్తారో సమయ పాలన పాటించక ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నిర్ణీత సమయాల్లో అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు ఇది ఇలా ఉండగా అద్దె భవనంలో కొనసాగుతుండడం వారంలో ఒకరోజు ఉదయం తెరిసి సాయంత్రం లోపే మూసివేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ అధికారులు స్పందించి నిర్ణీత సమయాల్లో గ్రంథాలయాం పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు యువకులు సీనియర్ సిటిజన్స్ కోరుతున్నారు



## రైతులకు ఇచ్చిన హామీలు ఏవి

- యూపీ బడ్జెట్‌పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు
- ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం
- యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదు

# మూడు స్థానాల్లో బీజేపీదే గెలుపు



'మాకు అన్ని వర్గాల మద్దతు ఉంది'

కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉపాధ్యాయులు అండగా ఉన్నారు

కాంగ్రెస్ బీఆర్ఎస్ లు నాటకాలు ఆడుతున్నాయి

# అడ్డ గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నిమ్మనగోటి జోజి





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అడ్డ గూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మన గోటి జోజిని నియమిస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ధర్మారం గ్రామంలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు .యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డికి ఫోన్ చేసి నిమ్మన గోటి జోజిని అడ్డ గూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ అడ్డ గూడూరు మండల ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పోలే బోయిన లింగ యాదవ్ కు ఒక హత్య కేసులో జైలు శిక్ష పడడంతో నూతనంగా అడ్డ గూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా నిమ్మన గోటి జోజిని నియమిస్తున్నట్లు చెప్పారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఏ ఎన్నికైనా కాంగ్రెస్ పార్టీ గెలవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదే అని అన్నారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు చెప్పారు, ఎండిన బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన నిమ్మనగోటి జోజి మాట్లాడుతూ .. తన నియమాకానికి సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేలుకు, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులను,కార్యకర్తలను సమీకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ - లక్ష్మయ్య, అడ్డ గూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుండిగ జోసఫ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి,పాశం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమయ్య, మంటిపల్లి గంగయ్య, బాలెంల సైదులు , బాలెంల సురేష్, కడారి శ్రీను, మేడబోయిన శ్రీను, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జల్సాలకు అలవాటు పడి సెల్ఫ్ డ్రైవ్ పేరు తో మోసాలు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 20:** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో అందిన ఫిర్యాదు మేరకు విశ్వక్ ఫణీంద్ర అనే కోనసీమ జిల్లాకు చెందిన వ్యక్తి రెంటల్ పర్పస్ కోసం కార్లను అద్దెకు తీసుకొని సెల్ఫ్ డ్రైవ్ పేరుతో కంపెనీ పెట్టి కంపెనీ కోసమని కార్ల యజమానుల వద్ద నుండి కార్లను తీసుకొని వారికి నెలకు 30 నుంచి 40 వేలు ఇస్తానని చెప్పి అతను కనిపించకుండా పోయి కంపెనీ మూసివేసి వెళ్లాడని ఫిర్యాదు అందడంతో ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మూడు టీములు గా విడిపోయి ఏసీబీ బాలానగర్, ఎస్ హెచ్ ఓ జగద్గిరిగుట్ట, డి ఐ జగద్గిరిగుట్ట, ఏర్పాటు చేసుకొని అతన్ని కోనసీమ జిల్లాలో పట్టుకొని మొత్తం 26 కార్లను రికవరీ చేయడం జరిగిందని వాటి విలువ దాదాపుగా రెండున్నర కోట్లు ఉంటుందని బాలానగర్ ఏసిపి కార్యక్రమంలో ఏసిపి సురేష్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. విశ్వక్ ఫణీంద్ర తో పాటు రమణ, సత్యనారాయణ, వెంకటేష్ అనే నలుగురు వ్యక్తులు ఉన్నారు. అందులో విశ్వక్ ఫణీంద్ర ఒక్కడే దొరికాడని మిగతా ముగ్గురు పరారీలో ఉన్నట్టు తెలిపారు.ఇతని పై ఖమ్మం జిల్లా కల్లూరు పోలీస్ స్టేషన్ లో కూడా కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కేసును ఛేదించిన బాలానగర్ ఎస్ హెచ్ ఓ జగద్గిరిగుట్ట డిఐ జగద్గిరిగుట్ట టీము లను అభినందించారు వారికి తగు రివార్డులను అందజేశారు.

## ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో పోలీసుల వాహనాల తనిఖీలు

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 20:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రం లోని లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లారెడ్డి పేట ఎస్సై ఎన్ రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు మద్యం త్రాగి వాహనాలు నడిపినట్లు పోలీసులు గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై రమాకాంత్ వాహన దారులకు సూచించారు.

## వేముల కుర్తి లో బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ని ఎమ్మెల్సీ గా గెలిపించాలని ప్రచారం

వేముల కుర్తి లో ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి ఫిబ్రవరి 20:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ని గెలిపించాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని వేముల కుర్తి గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. కరీంనగర్, మెదక్ ,నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గ్రాడ్యుయేట్లను కలిసి కరపత్రాలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మాలేపు శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి కోటగిరి వెంకట స్వామి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రభాకర్, అరె రమేష్, దేశెట్టి రవి,కోటగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 20:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద శాతం ఇంటి పన్ను ఖచ్చితంగా వసూలు చేయాలని అన్నారు. ఆయా గ్రామాల వారీగా ఇంటి పన్ను వసూలు వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కచ్చితంగా వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. మార్చ్ 8 వరకు ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోర్ వెల్స్ చేతి పంపు లు త్రీ హెచ్ పి మోటార్లు సింగల్ ఫేస్ మోటార్లు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మేడిపల్లి భీమారం రెండు మండలాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీలు కంపోస్ట్ యార్డ్ వాటర్ ప్లాంటేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో రోజూ ఉదయం 7 గంటల నుండి ప చెత్త ట్రాక్టర్లు తిరగాలని తప్పకుండా చెత్త సేకరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో, జివాకర్ రెడ్డి డిపిఓ మదన్ మోహన్, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పై కొరడా రెండు సీజ్ ఒక కేసు నమోదు

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి..
పెబ్బేరు ఎంవిఐ వాసుదేవ రావు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 20:** ట్రాఫిక్ రూల్స్ పాటించని 3 ఇసుక ట్రాక్టర్లను పెబ్బేరు ఎంవిఐ వాసుదేవరావు గురువారం పట్టుకుని 2 ట్రాక్టర్లను సీజ్ చేశారు. 3 కేసులు నమోదు చేశారు. చాలా మంది ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదని గురువారం శాఖా పూర్ వై, రామా పూర్ ఇసుక రీచ్ ల వద్ద ఆయన వాహనాల తనిఖీలు నిర్వహించారు అందులో భాగంగా 3 ట్రాక్టర్లను ఆపగా అందులో ఇద్దరికి డ్రైవింగ్ లైసెన్సు లేదు, సరైన పత్రాలు చూపించకుండా ఇసుకను తరలిస్తుండటంతో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. మరో ట్రాక్టరు కు సైతం ఎంవీ ఆక్ట్ ప్రకారం సరైన పత్రాలు చూపించక పోవడంతో ఆ ట్రాక్టరు డ్రైవరు పై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, లేదంటే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంవిఐ వాహనదారులను హెచ్చరించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి ఫిబ్రవరి 20:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో వసంత పురం సాయమ్మ, నర్సింహా లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడంలో సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవి కుమార్, మద్దిలేటి,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రెండు లక్షల ఎల్వోసి చెక్కును బాధితుడికి అందించిన ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ప్రభు దాస్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 20:** ఉప్పల్ నియోజకవర్గ మీర్ పేట్ హెచ్ బీ కాలనీ 4 వ డివిజన్ చెందిన షణ్ముఖ్ అనే నిరుపేద అనారోగ్య బాధితుని కి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండు లక్షల రూపాయల ఎల్వోసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే కాకుండా సొంత ఖర్చుతో కూడా ప్రజలకు సేవ చేస్తానని ఎవరికి ఇబ్బందులున్నా స్వయంగా తనకు తెలియజేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, జెట్టా కిషోర్, నేమురి మహేష్ గౌడ్, నిరంజన్ చారి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నూతన సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 20:** కోరుట్ల రూరల్ ఏడిఈ రఘుపతి ఆధ్వర్యంలో భీమారం మండలంలోని గోవిందారం, పసునూరు మోత్కురావు పేట గ్రామాల్లో రాబోయే వేసవికాలం దృష్ట్యా మెరుగైన విద్యుత్తు సరఫరా చేసేందుకై సుమారు 10 లక్షలు ఖర్చుతో విద్యుత్ శాఖ ద్వారా ఆరు సింగిల్ ఫేస్ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసి ప్రారంభించారు . ఇందులో మన్నె గూడెం ఏఈ అశోక్, సబ్ ఇంజనీర్ హరిప్రసాద్, సిబ్బంది యూసఫ్, రాజేష్, రాజేందర్, జలంధర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పై అభివృద్ధి పనులకై శ్రమిస్తున్న సిబ్బంది అధికారులను మూడు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి ని సన్మానించిన మండల బిజెపి నేతలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి. ఫిబ్రవరి 20:** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డి బోయిన గోపి ని ఎల్లారెడ్డి పేటకు చెందిన బిజెపి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. బిజెపి పార్టీలో చురుకైన నాయకుడిగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలిచిన నాయకుడిగా పార్టీ గుర్తించి గోపీని జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిందని మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి లు తెలిపారు. జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపీని కలిసిన వారిలో పొన్నాల తిరుపతి రెడ్డి,చందు పట్ల లక్ష్మారెడ్డి తో పాటు ఎల్లారెడ్డి పేట బూత్ అధ్యక్షులు చందుపట్ల రామిరెడ్డి దిటి నర్సయ్య పాల్గొన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 20:** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జి అయిత రాధాకృష్ణ మాతృ మూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇన్చార్జి గా పనిచేస్తున్న రాధాకృష్ణా కుటుంబ సభ్యులను విలాసాగర్ గ్రామంలో పరామర్శించి రాజ్యలక్ష్మి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన అనంతరం వెంకట్ మాట్లాడుతూ, రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అండగా ఉండాలని ఆ మాతృమూర్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న ఎండి సలీం భాష మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం ఎగ్గని శ్రీనివాస్ రాకేష్ ఉమ్మడి సందీప్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## హంస నీతి శతక సాహిత్యాన్ని ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణ హరి





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 20:** రచయిత గుర్రం అంజయ్య రచించిన హంస నీతి శతకం అనే పుస్తకాన్ని మండల విద్యాశాఖాధికారి గాలి పెల్లి కృష్ణ హరి ఆవిష్కరించారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని వెంకటాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ను కృష్ణ హరి అభినందించారు. ఈ సందర్భంగా శతకంలో కవి సంఘ నీతి, రీతులను చక్కగా వివరించారని విద్యార్థులకు, పండితులకు ఉపయోగ పడేలా అలంకారాలు ఉన్నాయని ప్రశంసించారు. పండితులు కవులు ఇలాంటి రచనలు చేయాలని విద్యార్థులు సైతం రచనలు చేసే లా ప్రోత్సాహించాలని ఎంఈఓ సూచించారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

### టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల** తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక , తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి








**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 20:** పెబ్బేరు మండలం రంగాపురం వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపనపల్లి తిరుపతమ్మ (50) మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే రంగాపురం గ్రామానికి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ భర్త బాల వెంకటయ్య (50) బుధవారం పుల్లగజెర్ల గ్రామంలో వారి బంధువులు శివ మాల వేసుకోవడంతో ఇరుముడి కార్యక్రమానికి వెళ్లారు. గురువారం తిరిగి తమ స్వగ్రామానికి వచ్చి బస్సులో దిగారు.బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఎర్రవల్లి నుంచి వస్తున్న స్కార్పియో కారు (టిజి 08 6813) అతి వేగంగా వచ్చి ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్కార్పియో కారు నడుపుతున్న వారు ఎర్రవల్లి గ్రామానికి చెందిన వినోద్ గా పోలీసులు గుర్తించారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.మృతురాలి భర్త బాల వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వాసుపత్రి కి తరలించినట్లు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు

# ఆర్యవైశ్య మహా సభ ఎన్నికలు సజావుగా జరగాలి

- హైదరాబాద్ ప్రకృతి చికిత్సా లయం ఆవరణలో మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు
- బేగంపేటలోని ఒక దారికి రోశయ్య మార్గ్ గా నామకరణం
- వెంటనే చర్యల కై అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
- సీఎంని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన ఆర్య వైశ్య ప్రముఖులు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము గుప్తా అల్లాడి ఫిబ్రవరి 20**: ఆర్య వైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజాస్వామ్యయుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డి శేషాద్రిని ఆదేశించారు. ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు మిగతా సంఘాల ఎన్నికలకు ఆదర్శంగా ఉండాలని అందుకు అధికారికంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను చట్ట రీత్యా తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే తను కల్వకుర్తి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్య వైశ్యుల ముద్దు బిడ్డ రోశయ్య విగ్రహాన్ని హైదరాబాదులోని ఆయన ఇంటికి సమీపంలో గల ప్రకృతి చికిత్సా లయంలో ఏర్పాటు ఆ దారికి రోశయ్య మార్గ్ గా నామకరణం చేయడానికి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అపర తెలంగాణ గాంధీగా పేరున్న మరో ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, వెల్దండ గ్రామానికి చెందిన బికుమాండ్ల ముత్యాలు విగ్రహావిష్కరణ సందర్భంగా రోశయ్య తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సీఎం ను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖుల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గుప్తా, ఉమ్మడి ఆర్యవైశ్య మహా సభ మాజీ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తా, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నందారం ప్రశాంత్, మహా సభ విద్యా కమిటీ చైర్మన్, అధ్యక్ష్య అభ్యర్థి మిడి దొడ్డి శ్యాం సుందర్, ఆర్య వైశ్య మహాసభ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వంగూరు సురేష్, చకిలం రమణయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా నియోజక వర్గాల అధ్యక్షులకు, ఈనెల 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన శ్రీమతి సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణా తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రణయ్ తేజ మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలకు తోడ్పాటు నందించిన మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ కొమిరెడ్డి రాములు జ్యోతక్క ల కృషిని మరువలేనని అలాగే కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తో పాటు నిరంతరం నన్ను వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ నన్ను ముందుకు నడుపుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చందు, విజయ్ ఆజాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనకు అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణా తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారే నని శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు మాట్లాడిన మాటలను గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, అలాగే యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి సురభి దివెది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఖాలిద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణా తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, తీసుకోవడం జరిగిందని తెలిపారు

## మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**నల్గొండ :** మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఇటీవల హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి వెంట ఓ దాబా ముందు ఆగిన ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుడి బ్యాగ్ నుంచి 25 లక్షల దొంగతనం జరిగింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు, హోటల్ లోని సిసి కెమెరాలను పరిశీలించగా.. ఓ కారులో వచ్చిన నలుగురు దుండగులు.. ట్రావెల్స్ బస్సులోకి వెళ్లి.. రెండు నిమిషాల్లోనే బ్యాగు తో తిరిగి కారులో ఎక్కి పరారైన దృశ్యాలు కనిపించాయి. ఇది అంతర్:రాష్ట్ర దొంగల ముఠా పని అని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్.. నాలుగు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆఖరికి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మన్వార్ తాలూకా, రాళ్ళ మండల్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ ను అరెస్టు చేసి.. 25 లక్షల రూపాయల నగదు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.

## బిఆర్ఎస్ తీరు, కేటీఆర్ వైఖరిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైర్.

**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్, కేటీఆర్ లపై మండిపడ్డారు. బిఆర్ఎస్ బరితెగించి వ్యవహరిస్తుంది. అధికారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మీద అనేక ఆరోపణ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని 1000 ఎకరాల భూముల ఆక్రమణకు గురయ్యింది. వాటిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో వ్యక్తిగత జీవితంలో తొంగి చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ లో మీరు వ్యక్తిగతంగా సినిమా తొంగి చూడలేదా? కలెక్టర్ పై ఎలాంటి కేసు లేదని నేను ఇవాళ మీడియాలో చూశాను. కలెక్టర్ పై కేసులు లేనప్పుడు వ్యక్తి గతంగా అవమాన పరిచినదుకు క్షమాపణ చెప్పాలి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా టీ పాయింట్ ఫ్లెక్స్ లో కేటీఆర్ ఉంటే తొలగించినందుకు కలెక్టర్ పై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. పదేళ్ల అవినీతి అక్రమ పాలనలో అనేకమంది కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన భయపడలేదు. ఐఏఎస్, ఐపీఎస్ ఆధికారులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది. డబుల్ బెడ్రూం లో జరిగిన అవినీతిని బయట తీస్తున్నందుకు ఆరోపణలు చేస్తున్నారు.